# మాదిరెడ్డి సులోచన

# పూలమనసులు



# పూల మనసులు

(నవల)

మాదిరెడ్డి సులోచన

నవోదయ పబ్లిషర్స్
కారల్‌మార్క్స్ రోడ్డు
విజయవాడ - 2

**POOLA MANASULU** (Novel)
Madireddi Sulochana

© Madireddy Ramakrishna Reddy, USA

October, 2006

ఈ పుస్తకం పై వచ్చే రాయల్టీ
**కరుణశ్రీ సేవాసమితి**
(హైదరాబాద్) వారికి చేరుతుంది.

*Published by :*
Navodaya Publishers
Karl Marx Road
Vijayawada - 520 002
Phone : (0866) 2573500

*Laser Type Setting :*
**Sri Sri Printers**
Vijayawada - 520 002

*Printed at :*
**Nagendra Press**
Suryaraopet, Vijayawada - 520 002

*Price :*
Paperback : Rs. 90/-
Hord Bound : Rs. 130/-

# మా మనవి

**తిరిగి** యిన్నేళ్ళకు మాదిరెడ్డి సులోచన నవలలు మీ ముందుకు వచ్చాయి. దాదాపు నలభై యేళ్ళ క్రితం, అచ్చమైన తెలంగాణా వాతావరణం, పొందికైన మానవ సంబంధాలూ కలగలిపి చక్కని యితివృత్తాలతో డెబ్బై పైగా నవలలు రచించారు. ఆమె సాహిత్యంలో కనిపిస్తాయి. వాసిలోనూ, రాసిలోనూ కూడా సులోచన రచనలు ఎన్నతగినవే. ఆమె ప్రమాదవశాత్తూ అకాలమరణం పాలు కాకుండా వుంటే, మరెన్ని మంచి నవలలు రాసి వుండేవారోననేది ఊహకు మాత్రమే మిగిల్చి వెళ్ళిపోయారు.

ఇప్పుడు, అంటే నూతన సహస్రాబ్ది తొలిదశకంలో యీ నవలల్ని చదువుతున్నపుడు కొన్ని కొన్ని సందర్భాలలో పాఠకులకు అసహజంగా వున్న భావన కలిగే అవకాశం వుంది. ఎందుకంటే గడచిన నలభై సంవత్సరాలలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ఆనాటి రూపాయికి, నేటి రూపాయికి పొంతన లేదు. కొన్ని వూళ్ళపేర్లు, కొన్ని మాటలు అర్థాలు సైతం మారిపోయాయి. వేషధారణ మారింది. దూరాలు తగ్గిపోయాయి. భూగోళం గుప్పెట్లో వొదిగిపోయింది. ఆనాడు వంద రూపాయలంటే చాలా పెద్ద మొత్తం. నేడు అది చిల్లరడబ్బు. కనుక ఇలాంటివి మాదిరెడ్డి నవలలో తారసపడినప్పుడు విజ్ఞులైన మా పాఠకులు కాలంతో అన్వయించుకుని అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాము. ఆచార వ్యవహారాలలో, మాటతీరులో వున్నట్టుండి ఎన్నో మార్పులు వచ్చాయి. గత పదిహేను యిరవై సంవత్సరాలలో యీ మార్పు అత్యంత వేగంగా జరిగింది.

ఎన్ని మార్పులు వచ్చినా మానవనైజాలు, ప్రవృత్తులు ఎన్నటికీ మారవు. ప్రేమ, ద్వేషం, స్వార్థం లాంటి ముడిదినుసుకు యెన్ని తరాలు గడిచినా చలనం వుండదు. అందుకే మాదిరెడ్డి సులోచన కాల్పనిక సాహిత్యంలో మౌలిక అంశాలు నేటికీ నూతనంగానే వుంటాయి. మా సంస్థ 50 సంవత్సరాలలోకి అడుగుపెట్టిన తరుణంలో వుత్తమ విలువలను ప్రోది చేసిన మాదిరెడ్డి నవలలను పునర్ముద్రించడం మాకెంతో ఆనందంగా వుంది. తెలుగు పాఠకులు సొంతం చేసుకుని, చదివి ఆనందిస్తారని మా ఆకాంక్ష.

విజయవాడ నవోదయ పబ్లిషర్స్

1.10.2006

# పూల మనసులు

సంధ్యాదేవి తీవిగా, మెల్లగా అరుదెంచింది. సూర్యుడు ఆమెకు ముఖం చాటు చేస్తూ వెళ్ళిపోయాడు. ప్రకృతి రమ్యంగా కనిపిస్తోంది. ఏటి ఒడ్డున నిలబడి  పరవశంగా  అవతలి గట్టుకేసి చూస్తోంది రాజశ్రీ. ఆమె కనులు ఆనందంతో మిలమిలలాడాయి.

"ఏమిటి రాజీ, అంత పరవశంతో చూస్తున్నావు?'' ఆమె స్నేహితురాలు వచ్చి భుజం తట్టింది.

"అవతల గట్టున వున్న తోట చూడవే. ఎంత అందంగా వుందో? ఆ పూలు చూడు యెలా విరగబూశాయో! వేసవిలో అంతలా పూలు పూయటం నేను ఎక్కడా చూడలేదే ?''

"మీ వూరి తోటను నువ్వు యెప్పుడూ చూడనట్టు వర్ణిస్తావేమే?'' స్నేహితురాలు ఫక్కున నవ్వింది.

"ఆ నవ్వులన్నీ మీరే పంచుకోకండే మాకూ భాగం పెట్టండి'' దూరాన మామిడికాయలు రుచిచూస్తున్న నల్గురు యువతులు పరుగున వచ్చారు.

"ఇది ఆ తోటనుచూసి  పరవశించిపోతోందే కొత్తదానిలా! అందుకే నవ్వు వచ్చింది.''

"నువ్వేం నవ్వక్కరలే; నా చిన్నప్పుడు యిక్కడ ఉన్నత పాఠశాల లేక నేను  సిటీలో చదివాను.  ఇప్పుడు సరదాలు పోయాయి. నా చిన్నప్పుడు యిల్లుదాటి వెళ్ళేవారమా?'' అని "అంతెందుకు పోయిన సంవత్సరం పొలాలు చూడాలంటే అంగీకరించలేదు నాన్నగారు?''

"ఓహో! రాజశ్రీగారు ఈవూరి మహారాణి అన్నమాట" ఒకరు పరిహాసమాడారు.

"ఏడ్చినట్టుందే తెలివి! యువరాణి అను" యింకొక స్నేహితురాలు సవరించింది.

"నిజంగా యువరాణివేనే. అదృష్టం అంటే నీది. ముగ్గురన్నలకు ముద్దుల చెల్లెలివి. నాన్నకు గారాలపట్టివి. అమ్మకు అందాల అపురూప బొమ్మవు. నీ అదృష్టం వర్ణించ నా తరమా?"

"తరంకాని పనులెందుకు చేస్తావు సఖీ! నీ అదృష్టానికేం తక్కువే" రాజశ్రీ గర్వంగా అడిగింది.

"ఇంకా నీకు తెలియదుటే రాజీ! దాని మెడకు ఓ పంతులుగారు ఉరేస్తున్నాడే" యింకొక యువతి పలకరించింది.

"వద్దని చెప్పకపోయావుటే సుమతీ!" జడను మెడచుట్టూ చుట్టి అడిగింది రాజశ్రీ.

"అమ్మో! నాన్నమాట కెదురు చెప్పటమే?" సుమతి భయంగా చూసింది.

"పోవే దద్దమ్మా, నాన్న కాదు గదా నన్ను సృష్టించిన బ్రహ్మదేవుడు వచ్చినా నేను నా స్వభావానికి వ్యతిరేకంగా ఏ పనీ చెయ్యను" అన్నది తన విశాలనేత్రాలు తిప్పుతూ.

"అదంతా యిప్పటి మాటేనే. అబలలము. పెద్దలమాట విని తీరాలి" సుమతి అన్నది.

"మనం వినాలే. రాజీ కేం అవసరం? ఈ ఊరికి మకుటంలేని మహారాజు దాని నాన్న. డబ్బుంది. చదివిస్తారు. ఏ ఫారిన్ రిటర్న్ ఆఫీసర్‌కో యిచ్చి చేస్తారు. కదే రాజీ?"

"నాకేం తెలుసు. నా చదువయి నేను స్వయంగా సంపాదించ నేర్చినప్పటి మాట కదే? నాకు ఫారిన్ వెళ్ళాలని వుంది. నాన్నగారు నా మాట కాదనరు" అన్నది ధీమాగా.

"వెళ్ళువే. మేము గర్వంగా మా స్నేహితురాలు ఫారిన్ వెళ్ళిందని చెప్పుకుని తృప్తిపడతాము" అన్నది సుమతి.

"అరె, మనము మాటల సందర్భంలోపడి అసలు విషయమే మరిచి పోయాము. ఆ తోటలో పూలు కోయందే నాకు తోచదే. వెళ్దామా?'' అన్నది రాజశ్రీ.

"ఎవరిదో తెలియదన్నావు కదే. వెళ్ళి ఏం చేద్దాం? వాళ్ళు రానివ్వకపోతే ?''

"సుమతీ! నీ సతీసుమతి వేషాలు కట్టిపెట్టవే. అది యెవరిదయినా సరే వెళ్ళి తీరాల్సిందే? గోపాలరాజుగారి అమ్మాయికి అడ్డా? ఒరేయ్ ముత్యాలూ'' అని నౌకర్ని కేకేసింది రాజశ్రీ.

"అమ్మాయిగారూ'' వచ్చి వినయంగా చేతులు జోడించాడు.

"బండి కట్టమంటారా?'' అన్నాడు.

"ఇప్పుడే కాదు. అదుగోఆ కనిపించే తోట చూడాలిరా?'' తోటవైపు వేలుపెట్టి చూపింది.

"ఆ తోటా?'' అదిరిపడ్డాడు ముత్యాలు, "అది నాన్నగారి బద్దవిరోధి అయిన రామరాజుదమ్మా. అతను పట్నం చదువు వొదిలి, నాన్న గారు అన్యాయం చేస్తున్నారని ఎలెక్షనులో నిలబడాలని వచ్చిండు.''

"మరి నిలబడలేదేం?'' అన్నది ఠీవిగా.

వాడు బుర్ర గోకుతూ ఆలోచించాడు. ఏం చెప్పాలో తెలియలేదు. "ఏమో మరి, రెండేళ్ళలో తోటను భలేగా పెంచాడు. చిన్న యిల్లు కూడా కట్టుకున్నాడు. అక్కడికి వెళ్ళినట్టు తెలిస్తే నాన్నగారు చంపేస్తారు'' అన్నాడు.

"ఏం చంపడు. దారి చూపించు.''

అమ్మాయిగారి స్వభావ మెరిగిన ముత్యాలు మరేం చెప్పక దారి తీశాడు, గేటువద్ద ఒక ముసలి యెదురు వచ్చాడు. "రామ్‌బాబుగారున్నారా? అమ్మాయిగారు తోట చూడాలంటోంది?''

''అయ్యగారు ఊరికెళ్ళారు ముత్యాలూ! వచ్చి చూడమను. అమ్మాయి గార్లూ చెట్లమీద చెయ్యి వెయ్యొద్దు. అవి బాబుగారి ప్రాణాలు'' హెచ్చరించి ముసలి యింకోవైపు ద్రాక్ష తీగెలకు నీళ్ళు పెట్టసాగాడు.

అందమూ, అహంకారమూ, అభిమానమూ రాజశ్రీకి పెట్టని నగలు. తల్లిదండ్రులు చాలా గారాబం చేస్తారు. దేన్నీ లెక్కచెయ్యదు. గర్విష్ఠి అని పేరు. పట్టణంలో పెరిగింది. ఫస్టుక్లాస్‌లో మెట్రిక్యులేషన్ పాసయి పి.యు.సి.లో చేరింది. పి.యు.సి. పరీక్షలు ముగియగానే నలుగురు స్నేహితురాండ్రను వేసుకొని ఊరు వచ్చింది. ఊరిలో తండ్రి పలుకుబడి, ఆశ్రిత జనులను చూసి ఆమె గర్వం మరింత పెరిగింది. వద్దన్నపని చేయాలని పట్టుదల. అందరూ తోటలో జొరబడి ఆనందంగా చూడ సాగారు. రాజశ్రీ మాత్రం విరగబూసిన గులాబీలు, మందారాలు ఒక్కటి లేకుండా తెంపింది.

"రాజీ! చెట్టుమీద చెయ్యి వెయ్యొద్దన్నాడు కదే మాలి" సుమతి వారించబోయింది.

"బోడి మాలి సలహా వింటామటే?" యిష్టమొచ్చిన రీతిని మొక్కలు నలిపి పెట్టారు. మాలి అసహాయుడై చూశాడు. చీకటి పడ్డాక ముత్యాలు తెచ్చిన బండిలో యిల్లు చేరారు.

"వేసవిలో యిన్ని గులాబీలు యెక్కడివిరా రాజా?" తల్లి కమలమ్మ అడిగింది.

"నాన్నగారి బద్ధవిరోధి రామ్ లేడూ, వాడి తోట నాశనం చేసి వచ్చాము అమ్మా" గర్వంగా నవ్వింది.

"వాడు లేడా?" గోపాలరాజు ప్రశ్నించాడు.

"లేడు నాన్నా. వాడి మాలి ముఖం చూడాలి వెల్లవేసిన తెల్ల గోడలా అయింది" విరగబడి నవ్వింది రాజశ్రీ.

గోపాలరాజు మీసం మెలివేశాడు. "చూడు కమలా, పులి కడుపున పులే పుడుతుంది. వాడి తోటలో అడుగు పెట్టాలంటే జడుస్తారు జనం. రాజీ చూడు యెన్ని పూలు తెచ్చిందో" మురిసిపోయాడు.

వారంరోజులు రాజశ్రీకి క్షణాల్లా గడిచాయి. తరువాత స్నేహితులు వెళ్ళిపోయారు. ఆమెకేం తోచలేదు, ఏటిఒడ్డుకు వెళ్ళాలని బుద్ధి పుట్టింది. "అమ్మా, నేను అలా తిరిగివస్తాను ఏం తోచటంలేదు" అన్నది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1183**

* * *

**Read other books of Madireddy Sulochana @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=Madireddy+Sulochana&id=281**